# I BA MICRO ECONOMICS STUDY MATERIAL

## CHAPTER - 1

## అర్ధశాస్త్రం నిర్వచనం, పరిధి, ప్రాధాన్యత

అర్ధ శాస్త్రం (Economics ) అను పదం గ్రీక్ పదములు OIKOS అనగా గృహము NEMEINఅనగా నిర్వహణ అను పదముల కలయిక నుండి ఉద్భవించినది. క్రీ . పు 384-32 అరిస్టాటిల్ దీన్ని గృహ నిర్వహణ శాస్త్రం గా నిర్వచించారు.

పరిమితమయిన అధాయమును అత్యధిక పోదుపరితనంగా లేదా మితవ్యయం గా గృహ నిర్వహణ చేయుట అర్ధసాస్త్ర విషయమని వారి అభిప్రాయం చాల కాలం వరకు అర్ధశాస్త్రం మత శాస్త్రం నకు రాజకీయశాస్త్రం నకు అనుబంధ శాస్త్రం గా వుండేది.

అర్ధ శాస్త్రం శాస్త్రరూపం లో 1776 ఉద్భవించింది చెప్పవచ్చు. ఆడంస్మిత్ అను బ్రిటిష్ ఆర్ధికవేత్త 1776 లో 'దేశముల సంపద స్వబావం మరియు దానికి కారణం పరిశీలన' (An Enquiry into the Nature and Causes of Wealth of Nations) అను గ్రంధమును ప్రచురించి ప్రప్రధమంగా అర్ధసాస్త్రానికి శాస్త్ర రూపం ఇచ్చాడు. అందుకె ఆయనను అర్ధ శాస్త్ర పితామహుడు ( Father of Economics ) అంటారు. ప్రారంభములో దీనికి 'రాజకీయ అర్ధశాస్త్రం' (Political Economy) అను పేరు ఇచ్చారు. ఈ పేరు మార్చుటకు ఆ కాలం కొందఱు ఆర్ధికవేత్తలు ప్రయత్నిచినప్పటికీ మొట్ట మీద 19 వ శతాబ్దం చివరివరకు ఈ పేరే కొనసాగుచుండినది.రాజ్యపాలన లేదా నిర్వహణలో అర్ధసాస్త్రం కూడా ఈ లలక్షనమునే స్పురిమ్పచేస్తుంది.పన్నులు ,వాణిజ్యం,పరిశ్రములు,వీదేసి వ్యాపారం మొదలగు ఆర్ధిక సంభంద సూత్రాలు రాజ్యపాలనకు చేదోడు నుండునవి వారి అభిప్రాయం.

19 వ శతాబ్దము తుది సమయం లో అర్ధ శాస్త్రము రాజకీయ శాస్త్రము నుండి విడదీసి ప్రత్యేక శాస్త్రము ఎకనామిక్స్ అను పేరు ఇచ్చినారు ఈ పేరు రెండు ప్రధాన లక్షణాలు సూచిస్తూ 1)ఫిజిక్స్ ,డైనమిక్స్ మొదలగు సాస్త్రములగానే అర్ధ శాస్త్రం కూడా ఒక ప్రత్యేక శాస్త్రం అని,

2) అర్ధశాస్త్రం అధ్యయన లక్ష్యం వ్యక్తిగత మానవులు, ప్రభుత్వము లేదా రాజ్యము కాదు.

అర్ధశాస్త్రం గురించి వివిధ నిర్వచనాలు ఉన్నాయి. వీటిని నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు.

1) సంపద నిర్వచనం - ఆడంస్మిత్ ‘అర్ధ శాస్త్రం సంపదను గూర్చి చర్చించే శాస్త్రము.’

2) శ్రేయస్సు నిర్వచనం - ఆల్ఫ్రెడ్ మార్షల్ – ‘అర్ధ శాస్త్రం ఒకవైపు సంపదను గూచీ చర్చించే శాస్త్రము మరియొక వైపు అంతకంటే ముఖ్యమైన మానవుని శ్రేయస్సును గూర్చి చర్చిస్తుంది.’

3) కొరత నిర్వచనం - A C పిగు – ‘అర్ధ శాస్త్రం మానవుని కోరికలకు ప్రత్యామ్నాయ ప్రయోజనాలున్న పరిమిత వాస్తు సాధనాలకు మధ్యగల సంబంధం పట్ల మానవ ప్రవర్తనను పరిశీలిస్తుంది.’

4) ఆధునిక నిర్వచనం లేదా వృద్ధి నిర్వచనం. - శామ్యూల్ సన్

‘ప్రత్యామ్నాయ ప్రయోజనాలు గల పరిమితమైన ఉత్పలదాకా వనరులను ప్రజలు సమాజం ద్రవ్యాన్ని ఉపయోగించో ఉపయోగించ కుండానే కొన్ని ఎంపిక చుకుని ఉపయోగించడం ద్వారా వాస్తు ఉత్పత్తి సమాజంలో వివిధ వర్గాల మధ్య వర్తమాన భవిష్యత్ కాలంలో ఏ విధంగా పంపిణీ చేయడం జరుగుతుందో అనే పరిశీలనా అర్ధశాస్త్రం’.

<u>అర్ధశాస్త్రం పరిధి</u> :

సామాజిక శాస్త్రాలలో అర్ధశాస్త్రం ఒక ముఖ్యమైన శాస్త్రం సమాజం లోని మానవులకు ద్రవ్య పరమైన కార్యక లాపాలకు మధ్య సంబంధాన్ని అర్ధశాస్త్రం వివరిస్తుంది .మానవుడు ద్రవ్యాన్ని ఏవిధం గ సంపాదిస్తాడు ఆ ద్రవ్యంతో తన కోరికలను ఏవిధంగా సంతృప్తి పరచుకుంటాడు మొదలైన విషయాలను అర్ధశాస్త్రం పరిశీలిస్తుంది .నేటి మానవ జీవితంలో అర్ధశాస్త్రం ఒక విడదీయ రాణి భాగంగా మారిపోయింది

<u>అర్ధశాస్త్రం . ప్రాధాన్యత</u>

1 .ఆర్థిక వ్యవస్థ పనిచేసే తీరును అధ్యయనం చేయడానికి తోడ్పడుతుంది

2.ఆర్థికాభివృద్ధిని ప్రభావితం చేసే అంశాలను అధ్యయనం చేయవచ్చు

3.ఒక దేశ ఆర్థిక వ్యవస్థలోగల వివిధ ఆర్థిక సమస్యలను విశ్లేషణ చేస్తుంది

4.ఆర్థిక సమస్యల పరిస్కారానికి అవసరమైన విధానాల రూప కల్పనకు ఉపయోగ పడుతుంది

5.విదేశీ వ్యాపారం , విదేశీ మారక ద్రవ్యం ,విదేశీ చెల్లింపులు మొదలైన వాటిని గూర్చి తెలుసుకోవచ్చు

6.వ్యాపారస్తులకు బ్యాంకు నిర్వాహకులకు ,కుటుంబాలకు ఈ శాస్త్ర పరిజ్ఞానం అవసరం

7.బడ్జెట్ రూపకల్పనకు ,కొసవిధానం రూపకల్పనకు ఈ శాస్త్ర పరిజ్ఞానం అవసరం))

**<u>సుక్ష్మ మరియు స్థూల అర్థశాస్త్రల మధ్య గల తేడా</u>:**

ఆధునిక ఆర్థిక విశ్లేషణ రెండు రకాలు అవి:

1) సుక్ష్మ ఆర్థిక విశ్లేషణ

2) స్థూల విశ్లేషణ

సుక్ష్మ స్థూల అనే పదాలకను మొట్ట మొదటి సారిగా 1933 వ సవత్సరం లో రాగ్నార్ ఫ్రిష్ అనే ఆర్థికవేత్త ఉపయోగించారు.

1) **సుక్ష్మ ఆర్థిక విశ్లేషణ :**

ఆర్థిక వ్యవస్థలో వైయుక్తికా యూనిట్ల ప్రవక్తన పరిసిలించుట ద్వారా, అర్థిక వ్యవస్థను అనితీరును విశ్లేషించడాన్ని, సుక్ష్మ ఆర్థిక విశ్లేషణ లేదా సుక్ష్మ అర్థ శాస్త్రం అంటారు.

**స్థూల ఆర్థిక, విశ్లేషణ లేదా స్థూల అర్థ శాస్త్రం :**

జాతియం, సమిష్టి సప్లై,సమిష్టి డిమాండ్ మొత్తం పెట్టుబడి సాధారణ ధరల స్థాయి వంటి సమిష్టి యూనిట్ల ప్రవక్తన వాటి మధ్యగల పరస్పర సంబంధాన్ని పరిశీలించుట ద్వారా ఆర్థిక వ్యవస్థ పని తీరును విశ్లేసించడాన్ని స్థూల ఆర్థిక విశ్లేషణ లేదా స్థూల అర్థశాస్త్రం అని అంటారు. 1936 లో J.M.Keymes ప్రచురించిన, ‘The General Theory of Employment Interest and Money ‘అనే గ్రంధము స్థూల అర్థ శాస్త్రం అధిక ప్రాధాన్యత లభించింది.

స్థూల అర్థ శాస్త్రం లో ఉద్యోగిత స్థాయి విశ్లేషణకు ఇచ్చిన ప్రాధాన్యత వలన స్థూల అర్థ శాస్త్రాన్ని ఆదాయ ఉద్యోగిత సిద్ధాతం అని కూడా అంటారు.

ఇది మొత్తం ఆర్థిక వ్యవస్థ అంతటికి సంభందించిన విశ్లేషణ కాబట్టి దీనిని సమగ్ర సమతౌల్యం విశ్లేషణ అని కూడా అంటారు. స్థూల అర్థశాస్త్రం ఆర్థికవేత్త ఈ క్రింది మౌలిక ప్రశ్నలకి సమాధానం కోసం అన్వేషణ చేస్తాడు. అవి

1) స్వల్ప కాలం లో ఆదాయ ఉద్యోగిత స్థాయి ని నిర్వచించే అంశాలు ఏవి.

2) స్వల్ప కాలం లో వ్యాపార చక్రలకు కారణాలు ఏమిటి.

3) దీర్ఘకాలం ఆర్థిక అభివృద్ధి ప్రోస్తహించే శక్తులు ఏమిటి . ఈ ప్రశ్నలకు సమాధానం అన్వేషణ కోసం ఆర్థిక వేత్త ప్రయత్నిస్తూ ఉంటాడు.

**ప్రాదాన్యత :** సుక్ష్మ ఆర్థిక విశ్లేషణ ప్రాధన్యత ఈ క్రింది అంశాలు తెలియచేస్తాయి.

1) సమతౌల్యం స్థితి వద్ధ వైయుక్త యూనిట్ల ప్రవక్తనను అధ్యనం చేయవచ్చు.

2) స్వేఛ్ఛ వ్యాపారం ఆర్థిక వ్యవస్థలో ధరల నిర్ణయాన్ని వివరిస్తుంది.

3) కొరత వున్న వనరులను వివిధ ఉపయోగాలను మధ్య ఈ విధం గా పంపిణి చేయచ్చు వివరిస్తుంది.

4)వ్యాపారం నిర్ణయాలకు, సమస్యల పరిష్కారానికి, భవిష్యత్ ప్రణాళిక రచనకు, కావలిసిన పరిజ్ఞానాన్ని ఇస్తుంది.

5)పన్నులు విధింపు ప్రబవాలను తెలుసుకోవచ్చు.

6) విదేశి మారకపు రెట్ల నిర్ణయం చెల్లింపులు సమస్యలను అర్ధం చేసుకోవచ్చు.

**పరిమితులు:** ఈ విశ్లేషణ ఈ క్రింది అంశాలను పరిమితిని విధిస్తాయి.

1) 1989 లో ప్రపంచ వ్యాప్తం గా ఏర్పడిన ఆర్ధిక మధ్య ఈ విశ్లేషణ లోపాన్ని భాహిర్గతం చేసింది.

2) ఇది పాక్షిక విశ్లేషణ కాబట్టి ఆర్ధిక విధానాలను రుపకల్పనకి అంతగా ఉపయోగపడదు.

3) సంపూర్ణ పోటి,సంపూర్ణ ఉద్యోగిత స్వేఛ్చ వ్యాపారం అనేవి అవాస్తామిక ప్రమేయాలు.

4) ఇది ప్రాదమిక నిచ్చెల విశ్లేషణ కాబట్టి మారుతున్న పరిస్థితులకు అంతం గా అర్తించదు.

**<u>సుక్ష్మ</u> స్థూల <u>అర్ధసాస్త్రం మధ్య గల ప్రాధాన్యత తేడాలు</u>**

ఆర్ధిక వ్యవస్తలో ఒక్కొక యునిటిని గురించి పరిసిలించే అర్ధసాశ్ర్తాన్ని సుక్ష్మ అర్ధశాస్త్రం అంటారు.అలాగే వ్యవస్థలో యూనిట్లను విడివిడిగా కాకుండా మొత్తం గా పరిశిలిస్తే దానిని స్థూల అర్ధశాస్త్రం అంటారు. సుక్ష్మ స్థూల విశ్లేషన యొక్క లక్ష్యం ఆర్ధిక వ్యవస్థ అనితీరు విశ్లేసించడమే అయినప్పటికీ వీటి మార్గాలు వేరు అందుచే వీటి మధ్య అనేక తేడాలు వుంటాయి.

| **సుక్ష్మ అర్ధ శాస్త్రం** | **స్థూల అర్ధ శాస్త్రం** |
|---|---|
| 1) సుక్ష్మ విశ్లేషణ ప్రధానం గా వైయుక్తిక యూనిట్ల ప్రవర్తనకు సంభందించినది. | 1) స్థూల అర్ధ శాస్త్రం ప్రధానం గా సమిష్టి యూనిట్ల ప్రవర్తనకి సంభందించినది. |

| | |
|---|---|
| 2) సుక్ష్మ అర్ధ శాస్త్ర ధరల నిర్ణయానికి ఇచ్చిన ప్రాధాన్యత వలన దీనికి ధరల సిద్ధాంతం అని పేరు. | 2) స్థూల అర్ధ శాస్త్రం లో ఆదాయ ఉద్యోగిత స్థాయికి ఇచ్చిన ప్రాధన్యత వలన దీనిని ఆదయ ఉద్యోగిత సిద్ధాంతం అంటారు. |
| 3) సుక్ష్మ అర్ధ శాస్త్రం లో వనరులు కేటాయింపు ప్రాధానం. | 3) స్థూల విశ్లేషణలో ఆదయ ఉద్యోగిత స్థాయి నిర్ణయం ప్రధానం అయ్యింది. |
| 4)సుక్ష్మ అర్ధశాస్త్రం వైయుక్తిక యూనిట్ల సమతౌల్యాన్ని ప్రాధాన్యత ఇచ్చినందున ఇది పాక్షిక సమతౌల్యం విశ్లేషణ. | 4) స్థూల విశ్లేషణ మొత్తం ఆర్ధిక వ్యవస్థ సమతౌల్యనికి సంభందించిన కాబట్టి ఇది సమగ్ర సమతౌల్యం విశ్లేషణ. |
| 5)సుక్ష్మ అర్ధశాస్త్రం సహాయంతో మొత్తం ఆర్ధిక వ్యవస్థ అంతటికి సంభందించిన విధానాలకు రుపొందిన్చాలేము | 5)స్థూల విశ్లేషణ సమగ్ర విశ్లేషణ కాబట్టి దీని సహాయం తో మొత్తం ఆర్ధిక విధానం లో. రూపొందించ గలము |
| 6)సుక్ష్మ అర్ధ శాస్త్రనికి రికార్డో జే ఎస్ మిల్ మార్శాల్ మొదలైన ఆర్ధిక వేత్తలు ప్రాధాన్యత ఇచ్చారు. | 6)స్థూల విశ్లేషణకు జే ఎం కీమ్స్ అతని అనుచరులు మరియు ఆధునిక ఆర్ధిక వేత్తలు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. |

పైన పేర్కొన్న విధానం గ సుక్ష్మ స్థూల విశ్లేషణ మధ్య తేడాలు ఉన్నపటికీ ఇవి రెండు ఒకదానితో ఒకటి ప్రత్యాన్మాయం కాదు ఆర్ధిక వ్యవస్థలో విశ్లేషణకు రెండు అవసరమే.

## **అర్ధశాస్త్రం విశ్లేషణ పద్ధతులు మరియు ఆగమన నిగమన పద్ధతులు**:

ఆర్ధిక విశ్లేషణ పద్ధతులు రెండు రకాలు అవి.

1) నిగమన పద్ధతి,

2) ఆగమన పద్ధతి.

## **నిగమన పద్ధతి** :

ఈ పద్ధతి సంప్రాదాయ ఆర్ధిక వేత్తలు ఎక్కువగా ఉపయోగించారు.దీనిని విశ్లేనాత్మక పద్ధతి అని కూడా అంటారు. ఈ

పద్ధతిలో ప్రమేయాల ఆధారం గా వివిధ ఆర్థిక చలనాల మధ్య కార్యకారణ సంభందాన్ని తగ్గించి ఒక సూత్రాన్ని లేదా సిద్ధాంతాన్ని రూపొందించారు.దీనిని ప్రమేయదార పద్ధతి అని కూడా అంటారు. అర్ధశాస్త్రం లో ప్రధాన సుత్రలనీ నిగమన పద్ధతిపై ఆధారపడి రుపొందిన్చినవే. ఉదా: డిమాండ్ సూత్రం సప్లై సూత్రం క్షినోపాతం ప్రయోజన సూత్రం మొదలయింది.

**<u>నిగమన పద్ధతి సుగుణాలు</u>:**

1) ఇది సులభమైన పద్ధతి ప్రమేయాల ఆధారాల సులభంగా సూత్రాలను రుపొందించవచ్చు.

2)అర్ధశాస్త్రం లో ప్రయోగాలకు అవకాశం లేదు కాబట్టి ద్వారా సూత్రాలను రూపొందించవచ్చు.

3) ఈ పద్ధతిలో గనితమును ప్రవేసపెట్టడం ద్వారా కచ్చితమైన నిర్ణయం చేయవచ్చు.

4) ఇది మానవ మేధస్సు కి ప్రాధాన్యత ఇస్తుంది.

**<u>నిగమన పద్ధతిలో లోపాలు</u>:**

1) నిగమన పద్ధతిలో వుహాలు, ప్రమేయాలు ఆధారం గ సూత్రాలను రూపొందిస్తారు.కాబట్టి ఊహలు ప్రమేయాలు నిజం కానప్పుడు సూత్రాలు కూడా వ్యర్ధం అవుతాయి.

2) ప్రభుత్వం విధానాల రూపకల్పనకు ఈ పద్ధతి పై ఆధారపడి సూత్రాలు ఉపయోగపడవు.

3) స్థిరమైన పరిస్థితులలో రూపొందించి సూత్రాలు మార్తున్న కాలానికి వర్తించకపోవచ్చు.

4) గణితాన్ని సులభంగా అర్ధం అర్ధం చేసుకోలేము.

**<u>ఆగమన పద్ధతి</u>**

ఈ పద్ధతిలో జర్మంకి చెందిన శాస్త్రవేత్తలు ఉపయోగించారు. ఈ పద్ధతి చారిత్రాత్మక పద్ధతి అని అనుభవ ప్రధాన పద్ధతి అని కూడా అంటారు ఇది సిద్ధాంతానికి ఆచారానికి మధ్య తేడాను పురిస్తుంది.

ఈ పద్ధతి ప్రకారం ఏదైనా ఒక సూత్రాన్ని రూపొందించాడానికి ఒక సమస్యని స్వికరించాదినికి ధానీ సంభందించిన గానకం సమాచారాన్ని సేకరించి దీనికి బట్టి ఈ పద్ధతి నాలుగు దసలు వుంటాయి అవి;

1) సమస్య స్వీకరణ

2) సమాచార సేకరణ

3) సమాచార క్రీదికరణ

4) సూత్రీకరణ

**<u>ఆగమన పద్ధతి సుగుణాలు</u> :**

1) ఇది సన్నిహితమైన పద్ధతి

2) నిగమన పద్ధతి ద్వారా రూపొందించిన సూత్రాలు నిజానిజాలు తెలుసుకోవచ్చు.

3) ఈ పద్ధతి ద్వారా రూపొందించిన సూత్రాలు సార్వత్రిఅక మరియు సార్థానికి.

**<u>ఆగమన పద్ధతిలో లోపాలు</u>**

1) ఇది పరిమితమైన పద్ధతి అన్ని సమస్యలకు సూత్రాలను దీని ద్వారా రుపొందిన్చాలెము.

2)వెయ ప్రయాసలతో కూడిన పద్ధతి.

3) కచ్చితమైన సపుర్నమైన గుణాంక వివరాలు లభ్యం కాక పోవచ్చు పై వివరించిన రెండు పద్ధతులలో ఒక దానికొకటి ప్రత్యన్మయలు కావు సమంగా అర్థిక విశ్లేషణ ఇవి రెండు పరస్పర పురకాలు.

**CHAPTER - 2**

## **డిమాండ్ సూత్రము దాని మినహాయింపులు:**

డిమాండ్ సూత్రం ధరకు డిమాండ్ మధ్యగల విలోమ సంభందాన్ని తెలియజేస్తుంది. అల్ఫ్రేడ్ మార్షల్ డిమాండ్ సూత్రాన్ని ఈ క్రింది విధం గా నిర్వచించెను.

## **మార్షల్ నిర్వచనం:**

ఇతర పరిస్థితులలో మార్పు లేనప్పుడు ఒక వస్తువు యొక్క ధర తగ్గితే డిమాండ్ పెరగటం, ధర పెరిగితే డిమాండ్ తగ్గడం జరుగుతుంది. ఈ క్రింది విధం గా ధర డిమాండ్ కు విలోమ సంభంధం ఉంటుందని మార్షల్ నిర్వచించెను.

ఒక వస్తువు యొక్క డిమాండ్ ముక్యం గా ఆ వస్తువు యొక్క ధర పై ఆధారపడి వుంటుంది.దీనిని ఈ క్రింది విధం గ చూపించవచ్చు.

DX = f(Px)

DX = X వస్తువు యొక్క డిమాండ్

PX = X వస్తువు యొక్క ధర

f = ప్రమేయం సంభంధం

## **డిమాండ్ పట్టిక**

మార్కెట్ లో వున్న వివిధ ధరల వద్ద ఒక వస్తువును వినియోగ దారులు ఎంతెంత పరిమాణం లో కొంతున్నారో తెలియజేసే పట్టికను డిమాండ్ పట్టిక అంటారు దీనిని ఈ క్రింది విధం గా చూపవచ్చు.

## **పట్టిక**

| ధర | డిమాండ్ |
|---|---|


| | |
|---|---|
| 5 | 1 |
| 4 | 2 |
| 3 | 3 |
| 2 | 4 |
| 1 | 5 |

పై పట్టిక లో ధర క్రమంగా తగ్గుతున్నప్పుడు దాని యొక్క డిమాండ్ పెరుగుతూ వుదతాన్ని గమనించవచ్చు.

అనగా ధర తగ్గుతూ ఉంటే డిమాండ్ పెరుగుతుంది కాబట్టి ధరకు డిమాండ్ కు విలోమ సంభందం వుందని తెలుస్తుంది.

**<u>డిమాండ్ రేఖ;</u>**

ఒక వస్తువు యొక్క ధరకు దాని డిమాండ్ కి మధ్య గల విలోమ సంభందాన్ని తెలియజేసే వివిధ భిన్దువులను కలుపగా ఏర్పడిన రేఖను డిమాండ్ రేఖ అంటారు. దీనిని ఈ క్రింది రేఖా పాఠం ద్వారా చూపవచ్చు




పై పటంలో చూపినట్లుగా ధర పెరిగితే డిమాండ్ తగ్గుతుంది ధర తగ్గితే డిమాండ్ పెరుగుతుంది కాబట్టి డిమాండ్ రేఖ పై పటంలో చూపినట్టు ఎడమనుండి కుడికి క్రిందికి వాలి ఉంటుంది

**డిమాండ్ సూత్రంమినహాయింపులు;**

మార్షల్ ప్రతిపాదించిన డిమాడ్ సూత్రం కొన్ని పరిస్థితులలో పని చేయక పోవచ్చు అందుచే వాటిని డిమాండ్ వాటిని డిమాండ్ సూత్రనికి మినహాయింపులు గా పేర్కొంటారు అవి.

1) గిఫెన్ వైపరీత్యం

2) గౌరవ సూచిక వస్తువులు

3) అంచనా వ్యాపారం

4)వినియోగ దారుని అజ్ఞానం

**<u>గిఫెన్ వైపరీత్యం</u>**

పేదవారి ఆహరం కోసం ఉపయోగించే జొన్నలు రాగులు సజ్జేలు వంటి వస్తువులు ధరలు పెరిగినప్పుడు ఇతర వస్తువులు కొనుగోళ్ళను కొంతవరకు తగ్గించుకుని ఈ ఆహరం దాన్యాలను ఎక్కువ డిమాండ్ చేస్తారు.

ఇది డిమాండ్ సూత్రాన్ని వ్యతిరేకం కాబట్టి దీనిని డిమాండ్ సూత్రాన్ని మినహాయింపుగా పేర్కొన్నారు.ఈ విషయాన్ని 'సర్ రాబర్ట్ గిఫెన్' చెప్పినందున అయన పేరు మీద గానే దీనిని గిఫెన్ వైపరీత్యం అంటారు.

**గౌరవ సూచిక వస్తువులు:**

బంగారం, వజ్రాలు, ప్లాటినం, విలువైన కారులు వంటి వస్తువులకు గౌరవ సూచిక లక్షణం వుంటుంది. వీటిని కలిగి వుండటం వలన సమాజం లో ప్రతిష్ట పెరుగుతుంది అని భావిస్తారు .అందువలన ధనికులు హొదా పేరు ప్రతిష్టలు కోసం వీటి ధర పెరిగిన ఎక్కువ డిమాండ్ చేస్తారు ధర తగ్గితే పేరు ప్రతిష్టలు ఉండనివి అని తక్కువ డిమాండ్ చేస్తారు. ఇది మార్షల్ ప్రతిపాదించిన డిమాండ్ సూత్రానికి వ్యతిరేకం. గౌరవ సూచిక వస్థువులనూ వెబ్లెన్ వస్తువులను అని కూడా అంటారు

**అంచనా వ్యాపారం;**

వస్తువులు ధరలో వచ్చిన మార్పులను ముందుగానే ఊహించి క్రమ విక్రయాలు కలిపి లబర్జన కోసం చేసే వ్యాపారాన్ని అంచనా వ్యాపారం అంటారు. ఉదా; షేర్లు సెక్యూరిటిలు ,బంగారం ,భూములు భవనాలు మొదలైనవి ఈ వ్యాపారం లో వస్తువులు ధర తగ్గుతుంది అని భావించి

కొంనడం తగ్గిస్తారు అదే విధం గా ధర పెరిగినపుడు ఇంకను పెరుగుతుంది అని భావించి కొనుగోలు చేస్తారు.ఇది డిమాండ్ సూత్రానికి విరుద్ధమం.

## వినియోగ దారుని అజ్ఞానం:

వినియోగ దారునకు పూర్తి మార్కెట్ పరిజ్ఞానం వుందక్ పోవచ్చు అందుచేత ధర తక్కువ వున్నా వస్తువులను నాసిరకం వస్తువులని భావించి తక్కువ కొనుగోలు చేస్తారు.అదే విధం గా ధర తక్కువ వున్నా వస్తువులను మేలురకం అని భావించి ఎక్కువ కొనుగోలు చేస్తారు.ఇది కూడా డిమాండ్ సూత్రానికి వ్యతిరేకం కాబట్టి దీనిని కూడా డిమాండ్ సూత్రానికి మినహాయింపుగ పేర్కొంటారు.

## డిమాండ్ వ్యాకోచం దాని రకాలు:

డిమాండ్ వ్యాకోచత్వం అనే భావనను అలఫ్రేడ్ మార్షల్ వివరించారు ఈయన ప్రతిపాదించిన డిమాండ్ సూత్రం ధరకు డిమాడ్ కు మధ్యగల ఖచ్చితమైన సంకయత్మక సంభందాన్ని వివరించదు.ఫలితం గా ధరకు డిమాండ్ కి మధ్య గల సంకయత్మక సంబంధాన్ని వివరించదు ఫలితం గా ధరకు డిమాండ్ మధ్య గల సంఖత్మక వివరించడానికి మార్షల్ డిమాండ్ వ్యాకోచత్వం అనే భావనను అభివృద్ధి చేసారు.

డిమాండ్ వ్యాకోచత్వం ప్రదానం గా మూడు రకాలు అవి;

1) ధర డిమాండ్ వ్యాకోచత్వం

2) ఆదాయ డిమాండ్ వ్యాకోచత్వం

3) జాత్యంతర డిమాండ్ వ్యాకోచత్వం

## ధర డిమాండ్ వ్యాకోచత్వం;

ధర లో వచ్చిన అనుపాతపు మార్పు వల్ల వస్తు డిమాండ్ లో వచ్చే అనుపాతపు మార్పు ధర డిమాండ్ వ్యాకోచత్వం అంటారు .

**ధర డిమాండ్ వ్యాకోచత్వం = డిమాండ్ లో వచ్చిన అనుపాతపు మార్పు / ధర లోవచ్చిన అనుపాతపు మార్పు**

**ధర డిమాండ్ వ్యాకోచత్వం** = $\Delta$ **Dx** ÷ $\Delta$Px

$\Delta$Px= వస్తు ధర లో వచ్చిన అనుపాతపు మార్పు

$\Delta$ **Dx** = వస్తువు డిమాండ్ **లో వచ్చిన అనుపాతపు మార్పు**

ధర డిమాండ్ వ్యాకోచత్వం ఐదు రకాలు అవి:

1) పూర్తి ధర డిమాండ్ వ్యాకోచత్వం


2) పూర్తి ధర డిమాండ్ అవ్యాకోచత్వం

3) సాపేక్ష ధర డిమాండ్ వ్యాకోచత్వం

4) సాపేక్ష ధర డిమాండ్ అవ్యాకోచత్వం

5) ఏకత్వ ధర డిమాండ్ వ్యాకోచత్వం

**<u>పూర్తి ధర డిమాండ్ వ్యాకోచత్వం</u>** ధర ఈ చిన్న మార్పు వచ్చినప్పటికీ వస్తు డిమాండ్ లో అంతమైన మార్పులు రావడానికి పూర్తి ధర డిమాండ్ వ్యాకోచత్వం అంటారు. దీని విలువను ∞ తో సూచిస్తారు పూర్తి ధర డిమాండ్ వ్యాకోచత్వం రేఖ ఈ క్రింది పటంలో చూపినట్లుగా ఉంటుంది




**<u>పూర్తి ధర డిమాండ్ అవ్యకోచత్వం</u>:**

వస్తు ధరలో ఎ విధం అయిన మార్పు వచ్చినప్పటికీ దాని డిమాడ్ లో ఎలాంటి మార్పు లేకపోతే (పెరగటం ,తగ్గడం)దానిని పూర్తి అవ్యకోచ ధర డిమాండ్ అంటారు.

దిని విలువ ం కి సమానం పూర్తి ధర డిమాండ్ అవ్యకోత్వం వున్నప్పుడు. డిమాండ్ రేఖ. ఈ క్రింది పటంలో చూపినట్లుగా ఉంటుంది





Figure-3: Perfectly Inelastic Demand


## <u>సాపేక్ష ధర డిమాండ్ అవ్యకోచాత్వం</u>

ధర లో వచ్చిన అనుపాతపు మార్పు కంటే డిమాండ్ లో వచ్చిన అనుపాతపు
మార్పుతక్కువగాఉండాన్నిసాపేక్షధరడిమాండ్అవ్యకోచాత్వంఅంటారు దీని విలువ ఒకటి కన్నా తక్కువ వుంటుంది అప్పుడు డిమాండ్ రేఖ. ఈ క్రింది పటంలో చూపినట్లుగా ఉంటుంది.





## <u>సాపేక్ష ధర డిమాండ్ వ్యాకోచత్వం</u>:

ధర లో వచ్చిన అనుపాతపు మార్పు కంటే డిమాండ్ లో వచ్చే అనుపాతపు మార్పు ఎక్కువగా వున్నపుడు దానిని సాపేక్ష ధర డిమాండ్ వ్యకోచత్వం అంటారు.దీని విలువ ఒకటి కంటే ఎక్కువ అప్పుడు డిమాండ్ రేఖ. ఈ క్రింది పటంలో చూపినట్లుగా ఉంటుంది




## <u>ఏకత్వ ధర డిమాండ్ వ్యాకోచత్వం</u>;

వస్తు ధర లో ఎంత అనుపాతం మార్పు వస్తుందో ఆ వస్తువు డిమాండ్ కూడా అంతే అనుపాతం లో మార్పు రావడానికి ఏకత్వం ధర డిమాండ్ వ్యాకోచత్వం అంటారు దీని వ్యాకోచత్వం విలువ ఒకటికీ సమానం గా వుంటుంది దీనిని ఈ క్రింది రేఖ లో చూపించడం జరిగింది.




## <u>ఆదయ డిమాండ్ వ్యాకోచత్వం</u>

ఆదాయం లో వచ్చినమార్పు శాతానికి ఫలితంగా డిమాండ్ లో వచ్చిన మార్పు శాతానికి మధ్య గల సంబంధాన్ని వివరించే దానిని ఆదాయ డిమాండ్ వ్యాకోచత్వం అంటారు.

<u>**ఆదయ డిమాండ్ వ్యాకోచత్వం**</u> = డిమాండ్ లో వచ్చిన మార్పు శాతం ÷ ఆదాయం లో వచ్చినమార్పు శాతం._ఇది 5 రకాలు అవి

1.సాపేక్ష **వ్యాకోచత్వం**

2. సాపేక్ష అ**వ్యాకోచత్వం**

3. పూర్తి **వ్యాకోచత్వం**

.4 పూర్తి అ**వ్యాకోచత్వం**

5.ఏకత్వ **వ్యాకోచత్వం**

**<u>సాపేక్ష ఆదయ డిమాండ్ వ్యాకోచత్వం</u>;**

వినియోగ దారుని ఆదాయంలో వచ్చిన మార్పు శాతం కన్నా డిమాండ్ వచ్చిన మార్పు శాతం ఎక్కువ వుంటే దానిని సాపేక్ష ఆదయ డిమాండ్ వ్యాకోచత్వం అంటారు దాని విలువ ఒకటి కంటే ఎక్కువ వున్నప్పుడు డిమాండ్ రేక ఎడమ నుండి కుడికి వుంటుంది.

**<u>సాపేక్ష ఆదాయం డిమాండ్ అవ్యకోచత్వం</u>:**

ఆదాయం లో వచ్చిన అనుపాతపు మార్పు కంటే డిమాండ్ లో వచ్చిన అనుపాతపు మార్పు తక్కువగ వుండాన్ని సాపేక్ష ఆదయ డిమాండ్ అవ్యకాచ్చత్వం అంటారు దీని వ్యాకోచత్వం విలువ ఒకటి కన్నా తక్కువ వుంటుంది.

**<u>ఏకత్వ ఆదయ డిమాండ్ వ్యాకోచత్వం</u>;**

ఆదాయం లో వచ్చే మార్పు శాతం డిమాండ్ లో వచ్చే మార్పు శాతం సమానం వుంటే దానిని ఏకత్వం ఆదాయం డిమాండ్ వ్యాకోచత్వం అంటారు దీని వ్యాకోచత్వం విలువ ఒకటికి సమానం వుంటుంది.

<u>పూర్తి **ఆదయ డిమాండ్** అ**వ్యాకోచత్వం**</u> **:**

ఆదాయం లో ఎంత మార్పు వచ్చినప్పటికీ  డిమాండ్ లో ఎటువంటి మార్పు లేకపోతే దానిని పూర్తి అ**వ్యాకోచత్వం ఆదాయ డిమాండ్ అంటారు.** దీని వ్యాకోచత్వం విలువ సున్యం గ వుంటుంది అయితే సాధారణంగా పురక వస్తువులు విషయం లో జాత్యంతర డిమాండ్ వ్యాకోచత్వం వుంటుంది

**<u>పూర్తి ఆదయ డిమాండ్ వ్యాకోచత్వం</u> :**

ఆదాయంలో ఏ చిన్న మార్పు వచ్చినప్పటికీ డిమాండ్ లో అనంతమైన మార్పులు వచ్చినట్లయితే దానిని పూర్తి ఆదయ డిమాండ్ వ్యాకోచత్వం అంటారు.

## **జ్యతంతర డిమాండ్ వ్యాకోచం**

ప్రత్యామ్నాయ పురక వస్తువుల ధరలలో వచ్చే అనుపాతపు మార్పు వల్ల డిమాండ్లో వచ్చే అనుపాతపు మార్పులను జాత్యంతర డిమాండ్ వ్యాకోచత్వం అంటారు

జాత్యంతర డిమాండ్ వ్యాకోచత్వం రెండు రకాలు అవి ;

1) XY లు ప్రత్యామ్నాయ వస్తువులు అయినప్పుడు

2) XY పూరక వస్తువులు అయినప్పుడు

**XY లు** ప్రత్యామ్నాయ **వస్తువులు అయినప్పుడు**

XY లు పూర్తి ప్రత్యామ్నాయ లు అయినప్పుడు జాత్యంతర డిమాండ్ వ్యాకోచత్వం అనంతంగా వుంటుంది అయితే పూర్తిగా ప్రత్యన్మయ కానప్పుడు సున్యం గా వుంటుంది. అయితే సాధారణంగా దీని విలువ సున్నాకి ఒకటికి మధ్య ఉంటుంది.

**XY లు పూరక వస్తువులు అయినప్పుడు**

XY లు సంపూర్ణ పురకాలు అయినప్పుడు వ్యాకోచత్వం విలువ అనంతం గా వుంటుంది .

**<u>ఉదాసీనతా వక్ర రేఖ లక్షణాలు</u>**

**నిర్వచనం** :

వినియోగ దారునికి సమాన సంతుష్టి నిచ్చే వివిధ వాస్తు సముదాయాలను సూచించే బిందువులను కలుపగా ఏర్పడిన రేఖను ఉదాసీనతా వక్రరేఖ అంటారు .

ఉదాసీనతా వక్రరేఖ ఈ క్రింది లక్షణాలను కలిగి ఉంటుంది

1...ఉదాసీనతా వక్రరేఖ మూల బిందువుకు కుంభాకారంలో ఉంటుంది

2.ఉదాసీనతా వక్రరేఖ లు ఒకదానికొకటి ఖండించుకోవు

3.ఒక ఉదాసీనతా వక్రరేఖ కు పైన ఉండే రేఖలు ఎక్కువ సంతృప్తి స్థాయిని సూచిస్తాయి

4.ఉదాసీనతా వక్రరేఖ లు x అక్షాన్ని గాని y అక్షాన్ని గాని తాకావు